క్లుప్తంగా

మూడో రోజుకు విద్యుత్‌ కార్మికుల దీక్షలు


చీఫ్‌ ఇంజనీర్‌ కార్యాలయం వద్ద దీక్షలు చేస్తున్న కార్మికులు.

శ్రీశైలంప్రాజెక్ట్‌: విద్యుత్‌ సంస్థలో ఎన్నో ఏళ్లుగా ఆర్టిజన్‌ కార్మికులుగా పనిచేస్తున్న తమను స్టాండింగ్‌ ఆర్డర్స్‌ ప్రకారం కన్వర్షన్‌ చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం మూడో రోజుకు చేరుకున్నాయి. ఎడమగట్టు జలవిద్యుత్‌ కేంద్రం చీఫ్‌ ఇంజనీర్‌ కార్యాలయం వద్ద బుధవారం కార్మికులు జె.కృష్ణయ్య, ఎస్‌.నరసింహులు, ఎం.వీరయ్య, జి.నారాయణమ్మ, ఎం.లక్ష్మి, కె.సీతాలక్ష్మి దీక్షలో పాల్గొన్నారు.

మల్లన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే బుడ్డా


ఎమ్మెల్యే బుడ్డాకు జ్ఞాపికను అందిస్తున్న ఈఓ

శ్రీశైలంటెంపుల్‌: శ్రీశైల భ్రమరాంబా మల్లికార్జున స్వామిఅమ్మవార్లను ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఎమ్మెల్యేకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎం.శ్రీనివాసరావు, అర్చకులు స్వాగతం పలికారు. మల్లికార్జున స్వామివారికి ఎమ్మెల్యే అభిషేకం నిర్వహించి భ్రమరాంబా దేవిని దర్శించుకున్నారు. అనంతరం ఆయనకు స్వామివారి శేషవస్త్రాన్ని, లడ్డూప్రసాదాలను, జ్ఞాపికను ఈఓ అందించి సత్కరించారు.

బోర్‌వెల్‌ ప్రారంభం

భక్తుల సౌకర్యార్థమై దేవస్థానం ఆవరణలో బోర్‌వెల్‌లను ఏర్పాటు చేశారు. హఠకేశ్వరం వద్ద రెండు, గోసంరక్షణశాల వద్ద, రుద్రపార్క్‌ వద్ద బోరుబావి ఏర్పాటు చేశారు. గోసంరక్షణశాల వద్ద బోరుబావికి శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి బోరును స్విచ్‌ ఆన్‌ చేసి ప్రారంభించారు.

సీసీ రోడ్ల నాణ్యత పరిశీలన


సీసీ కోర్‌ను సేకరిస్తున్న పంచాయతీరాజ్‌ అధికారులు

శ్రీశైలంప్రాజెక్ట్‌: శ్రీశైలం మండల కేంద్రమైన సున్నిపెంటలో బుధవారం సీసీ రోడ్ల నాణ్యతను పంచాయతీరాజ్‌ శాఖ అధికారులు పరిశీలించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సున్నిపెంటలో అంతర్గత సిమెంట్‌ కాంక్రీట్‌ రోడ్లను నిర్మించారు. పంచాయతీరాజ్‌ శాఖ ఎస్‌ఈ నాగరాజు, క్వాలిటీ కంట్రోల్‌ డీఈఈ మోహన్‌రావు, ఆత్మకూరు డీఈఈ ఆయాజ్‌, సబ్‌డివిజన్‌ అసిస్టెంట్‌ ఇంజనీరింగ్‌ అసిస్టెంట్‌ రవి నిర్మాణాలను పరిశీలించి సీసీ కోర్‌లను సేకరించి ల్యాబొరేటరీకి పంపారు.

ముడి జింకును భాస్వరంతో కలిపి వాడొద్దు


రైతులతో మాట్లాడుతున్న ఏడీఆర్‌ జాన్సన్‌

మహానంది: ముడి జింకును భాస్వరంతో కలిపి వరిలో వాడరాదని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం అసోసియేట్‌ డైరెక్టర్‌ ఆఫ్‌ రిసర్చ్‌ జాన్సన్‌ తెలిపారు. బుధవారం బొల్లవరం, నందిపల్లె గ్రామాల పరిధిలో సాగు చేస్తున్న వరి పొలాలను మహానంది మండల వ్యవసాయాధికారి నాగేశ్వరరెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జాన్సన్‌ మాట్లాడుతూ ముడి జింకును వరి పంటలో వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఏడీఏ రాజశేఖర్‌, శాస్త్రవేత్తలు రవికుమార్‌, జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక మాఫియాను అరికట్టాలి


మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

నందికొట్కూరు: ఇసుక మాఫియాను అరికట్టాలని సీపీఐ జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు, ఏఐఎస్‌ఎఫ్‌ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి నాగార్జున డిమాండ్‌ చేశారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఇసుక టన్ను రూ.744 ఉండగా రూ.వెయ్యి వసూలు చేస్తున్నారని ఆరోపించారు. బిల్లు ఇవ్వకుండా డీజిల్‌ పేరుతో అదనంగా వసూలు చేసిన నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో పార్టీ నాయకులు భాస్కర్‌గౌడ్‌, మస్తాన్‌వలి, గాబ్రియేల్‌, ఆనంద్‌, ప్రసాద్‌, కలాం పాల్గొన్నారు.

- వేలాది ఎకరాల్లో దెబ్బతిన్న మినుము పంట
- ఎకరా కనీసం 40 కేజీలు కూడా రాని పరిస్థితి
- రైతన్నలకు తీవ్ర నష్టం

ముంచిన మినుము


పూత, పిందె లేని మినుము పంట


విజిలెన్స్‌ దాడుల్లో పట్టుబడిన విత్తనాలు(ఫైల్‌)

ఆత్మకూరు: ఈ యేడాది రబీలో వేసిన మినుము పంట అన్నదాతలను నిలువునా ముంచేసింది. రాత్రీపగలూ కష్టించినా, మందులను పిచికారీ చేసినా, ఎరువులు వేసినా కనీసం ఎకరాకు నాలుగు బస్తాలు కూడా దిగుబడి రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నకిలీ విత్తనాల బెడద వల్లే ఈ పరిస్థితి దాపురించిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరాకు రూ.40 వేల నుంచి రూ.60 వేల దాకా పెట్టుబడి పెట్టి అప్పుల పాలయ్యారు. ఏటా రబీలో మినుము ఎకరాకు 8 నుంచి 12 క్వింటాళ్ల దిగుబడి రావడం సాధారణం. కానీ ఈ యేడాది పెట్టుబడులు కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదు.

జిల్లావ్యాప్తంగా 4.20 లక్షల ఎకరాల్లో మినుము పంట సాగైంది. ఆత్మకూరు డివిజన్‌లోనే దాదాపు 7 వేల హెక్టార్లకు పైగా మినుము పంటను రైతులు సాగుచేశారు. అధికారుల నామమాత్రపు తనిఖీల వల్ల నకిలీ విత్తనాల విక్రయం విడిగా మార్కెట్లో లభ్యం కావడంతోనే దిగుబడులు రాక రైతులు తీవ్రంగా నష్టపోయారనే ఆరోపణలున్నాయి. ఐదేళ్ల ఆత్మకూరు పట్టణంలో అధికారుల తనిఖీలో రూ.9 లక్షల విలువైన


తెగుళ్లు సోకిన మినుము పంట

అనుమతి లేని విత్తనాలు లభ్యం కావడం ఆరోపణలకు బలం చేకూరుతోంది. కర్నూలు విజిలెన్స్‌ అధికారులు లలితా ట్రేడర్స్‌, విజయలక్ష్మి, శ్రీ సాయిరామ్‌ ఫర్టిలైజర్‌ పురుగు మందుల దుకాణాల్లో నిర్వహించిన సోదాల్లో రూ.9.80 లక్షలు విలువ చేసే విత్తనాలు, రూ.1.27 లక్షలు విలువ చేసే ఎరువులు, రూ.4.14 లక్షలు విలువ చేసే

వాతావరణం సహకరించలేదు



ఈ యేడాది రబీలో మినుము పంటను సాగుచేసిన రైతులకు వాతావరణం సహకరించలేదు. తుపాన్‌ ప్రభావం, వర్షాలతో రైతులు పెట్టుబడులు పెట్టినా పంట దిగుబడి రాలేదు. ఎన్నడూ లేనివిధంగా మూడో వంతు పంట కూడా రాక పోవడం ఆందోళన కలిగిస్తోంది. పంట సాగుచేసే సమయంలో రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు తీసుకోవాలి.

– ఆంజనేయులు, ఏడీఏ, ఆత్మకూరు

పురుగు మందులను ఎలాంటి ఆధారాలు లేని విషయం బయటపడటం ఆందోళనకరం. అయినా కేవలం హెచ్చరికలతో సరిపెట్టి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం రైతులను మరింత ఆందోళనకు గురిచేస్తోంది.

- ఆత్మకూరు మండలం ఎస్‌ఎన్‌ తండాకు చెందిన రైతు నాయక్‌ ఎనిమిది ఎకరాల్లో మినుము పంట సాగుచేశారు. రూ.2 లక్షలకు పైగా ఖర్చు చేసి క్రిమి సంహారక మందులను పిచికారీ చేసినా 10 క్వింటాళ్లు కూడా చేతికందకపోవడంతో అప్పుల పాలయ్యాడు.
- బాపనంతాపురం గ్రామానికి చెందిన రైతు వెంకటేశ్వర్లు ఐదు ఎకరాల్లో మినుము సాగు చేయగా మూడు క్వింటాళ్లు మించి రాలేదు.
- కొత్తపల్లి మండలం నందికుంట గ్రామానికి చెందిన రైతు నాలుగు ఎకరాల్లో మినుము సాగు చేయగా 2 క్వింటాళ్ల దిగుబడులు వచ్చాయి.

ఎనిమిది ఎకరాల్లో సాగుచేశా



ఎనిమిది ఎకరాల్లో మినుము పంట సాగుచేశాను. దాదాపు 80 నుంచి వంద క్వింటాళ్లు మినుము దిగుబడులు వస్తాయని ఆశించాను. ఎకరాకు 2 క్వింటాళ్లు కూడా రాలేదు. రూ.2 లక్షలకు పైగా ఎరువులు, క్రిమిసంహారక మందులను కొనుగోలు చేసి పిచికారీ చేశా. పంట దిగుబడి రాకపోవడంతో దాదాపు రూ.4 లక్షల దాకా అప్పు మిగిలింది.

– గోపాల్‌నాయక్‌, ఎస్‌.ఎన్‌.తండా

ప్రభుత్వం ఆదుకోవాలి



ఆరు ఎకరాల్లో మినుము పంట సాగుచేశాను. క్రిమిసంహారక మందులకు రూ.1.50 లక్షలు ఖర్చు చేశాను. 12 క్వింటాళ్లు దిగుబడి మాత్రమే వచ్చింది. ధర కూడా అంతంత మాత్రమే ఉంది. క్వింటాల్‌ రూ.8 వేలకు మించి ధర పలకడం లేదు. ప్రభుత్వం పంట నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి.

– హరి, ఆత్మకూరు రైతు

ఫీల్డ్‌అసిస్టెంట్‌ను తొలగించటం తగదు


మాట్లాడుతున్న నాయకులు

జూపాడుబంగ్లా: రాజకీయ దురుద్దేశంతో తాటిపాడు ఫీల్డ్‌అసిస్టెంట్‌ చిన్నలింగన్నను సస్పెండ్‌ చేయటం తగదని వైఎస్సార్‌సీపీ జిల్లా జనరల్‌ సెక్రటరీ కోనేటి తిరుమలేశ్వరరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు తోకల కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం తాటిపాడు గ్రామంలో వారు విలేకరులతో మాట్లాడుతూ పంచాయతీ తీర్మానం చేసిన అధికారులు కూలీలకు ఉపాధి పనులు కల్పించలేకపోయారని, ఆ నెపం ఫీల్డ్‌అసిస్టెంట్‌పై నెట్టి సస్పెండ్‌ చేయడం బాధాకరమన్నారు. ఇదే విషయమై కోర్టును ఆశ్రయించనున్నట్లు చెప్పారు. అలాగే గ్రామానికి చెందిన లక్ష్మన్నగౌడు లన్నార్‌ ఉద్యోగం చేస్తూ ఉపాధిహామీ పనుల్లో మేట్‌గా ఉండటంతో టీడీపీ సభ్యత్వం తీసుకోవాలనడం ఎంతవరకు సమంజసమన్నారు. ఆతను ప్రభుత్వం నుంచి జీతం తీసుకుంటూ రాజకీయనాయకునిగా పెత్తనం చెలాయిస్తున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కర్నూలులో ఉంటున్న అతని కూతురి పేరును సైతం జాబ్‌కార్డులో చేర్చుకున్నాడని ఆరోపించారు. లన్నార్‌పై చర్యలు తీసుకుని, ఫీల్డ్‌ అసిస్టెంట్‌ను విధుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్‌ చేశారు.

పకడ్బందీగా భూముల రీసర్వే చేయండి


సర్వే సిబ్బందికి సూచనలిస్తున్న తహసీల్దార్‌ చంద్రశేఖర్‌నాయక్‌

జూపాడుబంగ్లా: రైతుల భూములను పకడ్బందీగా సర్వేచేసి సరిహద్దులు చూపించాలని తహసీల్దార్‌ చంద్రశేఖర్‌నాయక్‌ సర్వే సిబ్బందిని ఆదేశించారు. బుధవారం మండలంలోని 80బన్నూరు గ్రామంలో సమగ్ర భూ రీసర్వేను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌ మాట్లాడుతూ రైతులకు ముందుగా నోటీసులు ఇవ్వాలని, ఫోన్‌కాల్‌, వాట్సాప్‌ మెసేజ్‌ ద్వారా సమాచారం ఇచ్చి పొలాల వద్దకు రప్పించాలన్నారు. డాక్యుమెంట్లను పరిశీలించిన అనంతరం భూములను సర్వే చేయాలన్నారు. ఇష్టారాజ్యంగా భూములు సర్వే చేయవద్దన్నారు. రైతులు సర్వే అధికారులకు సహకరించి వారి భూములను సర్వేచేయించుకోవటంతో పాటు ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తెస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. సర్వే బృందం వెంట రీసర్వే డీటీ నాగన్న, మండల సర్వేయర్‌ ఆసిఫ్‌, వీఆర్వో అల్లాఉద్దీన్‌ ఉన్నారు.

పశు వ్యాధులను నిర్లక్ష్యం చేయొద్దు


జీవాలకు నట్టల నివారణ మందు తాపిస్తున్న వైద్య అధికారులు

జూపాడుబంగ్లా: పశువులు, జీవాలకు వచ్చే సీజనల్‌ వ్యాధుల పట్ల నిర్లక్ష్యం చేయొద్దని పశుసంవర్ధక శాఖ ఏడీ రామాంజనేయులునాయక్‌ సూచించారు. బుధవారం మండలంలోని తాటిపాడు గ్రామంలో సర్పంచ్‌ వంగల లక్ష్మీదేవమ్మ అధ్యక్షతన పశువైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వెటర్నరీ ఏడీ, సర్పంచ్‌ లక్ష్మీదేవమ్మ మాట్లాడుతూ పశువులు, జీవాల పోషకులకు ప్రభుత్వం రాయితీపై ఇస్తున్న గోకులం షెడ్లు, పశుగ్రాసం పెంపకం వంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీజనల్‌గా బర్రెలు, ఆవులు, ఎద్దులు, జీవాల్లో వ్యాపించే వ్యాధుల నివారణకు ఉచితంగా ఇస్తున్న టీకాలను తప్పనిసరిగా వేయించుకోవాలన్నారు. వాటికి ఎలాంటి అనారోగ్యం సంభవించినా రైతుసేవా కేంద్రాల్లోని పశువైద్యసిబ్బందిని ఆశ్రయించి చికిత్సలు చేయించాలన్నారు. అనంతరం జీవాలకు నట్టల నివారణ మందు తాపించి పశువులను చూడినిర్ధారణ, ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సంచార పశువైద్యశాల డాక్టర్‌ ఇర్ఫాన్‌, నవీన్‌కుమార్‌, నాగలక్ష్మి, సుమన్‌, కృష్ణారెడ్డి, మన్సూర్‌ బాషా, లక్ష్మన్నగౌడు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తనివ్వొద్దు


పనులను పరిశీలిస్తున్న మున్సిపల్‌ కమిషనర్‌ బేబి

నందికొట్కూరు: పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మున్సిపల్‌ కమిషనర్‌ బేబి సిబ్బందికి సూచించారు. బుధవారం మల్యాల పంప్‌హౌస్‌ను తనిఖీ చేశారు. మల్యాల గ్రామ సమీపంలోని పొలాలలో లీకేజీ అయిన పైపులైన్‌ పనులను కమిషనర్‌ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని పైపులైన్‌ మరమ్మతులు చేస్తున్నామన్నారు. పట్టణంలో తాగునీటి సమస్య రాకుండా చర్యలు చేపడతామన్నారు. ఆమె వెంట డీఈఈ నాసిర్‌, ఏఈ దినేష్‌ కుమార్‌ ఉన్నారు.

యువకుడికి గాయాలు

బండిఆత్మకూరు: సంతజూటూరు ఎస్సార్‌ పెట్రోల్‌ బంక్‌ వద్ద కారును బైక్‌ ఢీకొనడంతో ఓ యువకుడు స్వల్పంగా గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాలు.. ఆత్మకూరు కొత్తపల్లి నుంచి తిరుపతికి వెళ్తున్న కారు సంతజూటూరు పెట్రోల్‌ బంక్‌ వద్దకు రాగానే.. జీసీ పాలెం నుండి సంతజూటూరుకు బైక్‌పై వెళ్తున్న యాగంటి వెంకటాద్రి ఢీకొట్టాడు. ప్రమాదంలో వెంకటాద్రికి స్వల్ప గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

టీడీపీ వర్గీయుల ఘర్షణ


గ్రామంలో బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు

పగిడ్యాల: మండల పరిధిలోని నెహ్రూనగర్‌లో బుధవారం టీడీపీకి చెందిన ఎంపీ, ఎమ్మెల్యే వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఎంపీ వర్గీయుడు కట్టుబడి శ్రీనివాసులునాయుడు ఉదయం బొలెరో వెహికల్‌లో కర్నూలుకు వెళ్లి తిరిగి వస్తుండగా గ్రామ శివారులోని సాయిబాబా ఆలయం వద్దకు చేరుకోగానే అదే గ్రామానికి చెందిన ఎమ్మెల్యే వర్గీయుడు రవి పాటూరి అలియాస్‌ ఇడ్లీ స్నేహితుడు కలిసి బైక్‌పై ముందు వెళ్తుండటం గమనించి.. బొలెరో డ్రైవర్‌ రాము సైడ్‌ ఇవ్వాలని హారన్‌ కొట్టాడు. బైక్‌ నడుపుతున్న ఆనంద్‌ సైడ్‌ ఇవ్వగా... అదే బైక్‌పై ఉన్న రవిపాటి ఎవ్వడ్రా సైడ్‌ ఇవ్వమని చెప్పిందంటూ ఆగ్రహంతో బైక్‌ తీసుకుని వేగంగా కేసీ కెనాల్‌ బ్రిడ్జి వద్ద బొలెరోను క్రాస్‌ చేసి సైడ్‌ ఇవ్వకుండా అంతూ చూస్తానంటూ బెదిరించాడని బొలెరో డ్రైవర్‌ పోలీస్‌ సంధికొట్కూరు రూరల్‌ సీఐ సుబ్రహ్మణ్యం, ముచ్చుమర్రి ఎస్‌ఐ శరత్‌కుమార్‌రెడ్డికలకు ఫిర్యాదు చేశారు. కాగా గ్రామంలో చోటుచేసుకున్న ఘటన నేపథ్యంలో పోలీస్‌ బందోబస్తు ఏర్పాటు చేశారు.

నేడు కడమల కాలువలో ఆధార్‌ శిబిరం

బండిఆత్మకూరు: మండల పరిధిలోని కడమల కాలువ గ్రామంలో గురువారం ఆధార్‌ శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు ఐసీడీఎస్‌ సూపర్‌ వైజర్‌ రమాదేవి తెలిపారు. 6 ఏళ్లలోపు పిల్లలకు ఆధార్‌ నమోదు చేయించుకోవాలని ఆమె ప్రజలకు సూచించారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

పాములపాడు: నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించేందుకు పీఎం ఇంటర్న్‌షిప్‌ స్కీం కింద ఐటీఐ, డిప్లమా, డిగ్రీ పూర్తి చేసిన, ప్రస్తుతం చదువుతున్న యువతీ, యువకులకు ఇచ్చే ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ చంద్రశేఖర్‌ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని ఆయా గ్రామ సచివాలయాల పరిధిలో 21 ఏళ్ల నుంచి 24 ఏళ్ల వయస్సు కలిగిన యువతీ, యువకులు పీఎం ఇంటర్న్‌ షిప్‌ స్కీం కింద దరఖాస్తు చేసుకోవడానికి అర్హులన్నారు. శిక్షణ కాలంలో నిరుద్యోగులకు స్టైఫండ్‌ ఇస్తారన్నారు. నిరుద్యోగులు https:// pmintern rhip.mca.gov.in వెబ్‌సైట్‌ ద్వారా ఆన్‌లైన్‌ చేసుకోవాలన్నారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

పగిడ్యాల: ఐటీఐ, డిప్లమా, డిగ్రీ పూర్తి చేసిన, ప్రస్తుతం చదువుతున్న యువతీ, యువకులకు పీఎం ఇంటర్న్‌షిప్‌ స్కీం కింద ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఎంపీడీఓ సుమిత్రమ్మ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని పది గ్రామ సచివాలయాల పరిధిలో 21 ఏళ్ల నుంచి 24 ఏళ్ల వయస్సు కలిగిన యువతీ, యువకులు పీఎం ఇంటర్న్‌ షిప్‌ స్కీం కింద దరఖాస్తు చేసుకోవడానికి అర్హులన్నారు. శిక్షణ కాలంలో నిరుద్యోగులకు స్టైఫండ్‌ ఇస్తారని, సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ కోరారు. htt pr:// pminternrhip.mca.gov.in వెబ్‌సైట్‌ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

రీ సర్వేకు రైతులు సహకరించాలి

వెలుగోడు: రీ సర్వేకు రైతులు సహకరించాలని తహసీల్దార్‌ శ్రీనివాసగౌడ్‌ సూచించారు. మండలంలోని వేల్పనూరు గ్రామంలో బుధవారం భూమి పూజ చేసి రీ సర్వేను ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ రీ సర్వే ప్రాజెక్టులో భాగంగా వెలుగోడు మండలంలో వేల్పనూరు గ్రామాన్ని ఎంపిక చేశారని, సర్వే బృందానికి రైతులు సహకరిస్తే రీ సర్వే వేగవంతం చేయవచ్చన్నారు. రైతుల సమక్షంలోనే రోవర్‌ ద్వారా కొలతలు వేస్తామన్నారు. కార్యక్రమంలో డీటీ చంద్రశేఖర్‌, మండల సర్వేయర్‌ ఉపేంద్ర పాల్గొన్నారు.

సర్వేలు త్వరగా పూర్తి చేయాలి

కొత్తపల్లి: సర్వేలను త్వరగా పూర్తిచేయాలని ఎంపీడీఓ మేరీ అధికారులకు సూచించారు. బుధవారం ఆమె తన కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే ప్రతి సర్వేను సంబంధిత అధికారులు తగురా పూర్తి చేసే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. హౌస్‌హోల్డ్‌ జియోట్యాగింగ్‌, మిస్సింగ్‌ సిటిజన్స్‌ సర్వే, నాన్‌ రెసిడెంట్‌ సర్వే, ఈకేవైసీ, ఇతర సర్వేలు సకాలంలో పూర్తి చేయాలని చెప్పారు. పీజీఆర్‌–1యాప్‌లో పొందుపరచాల్సిన ఫోటోస్‌, సీటి ట్యాంకుల శుభ్రత, దిబ్బలు తొలగింపు, పరిసరాల పరిశుభ్రత తదితర పనులను తప్పకుండా అప్‌లోడ్‌ చేయాలన్నారు.

మున్సిపల్‌ చైర్మన్‌ హల్‌చల్‌

నందికొట్కూరు: మున్సిపల్‌ చైర్మన్‌ దాసి సుధాకర్‌రెడ్డి రెండు రోజుల క్రితం రాత్రి వేళలో జరిగిన ఘటన సోషల్‌ మీడియాలో హల్‌చల్‌ చేస్తుంది. పట్టణంలోని కోటా వీధికి చెందిన భాస్కర్‌రెడ్డి బైక్‌ పార్కింగ్‌ విషయంలో మాటకు మాట పెరిగింది. ఆ సమయంలో అక్కడే ఉన్న మున్సిపల్‌ చైర్మన్‌ జోక్యం చేసుకొని పింజరి లక్ష్మయ్యను బెదిరించడంతో బాధితుడు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. రోడ్డుపైకి వచ్చిన నీ ఇంటి బాల్కనీని పడగొడతానని మున్సిపల్‌ చైర్మన్‌ హెచ్చరించాడు. అయితే వారి మధ్య ఓ నాయకుడు రాజీ ప్రయత్నాలు చేసినా ఫలించలేదని తెలుస్తోంది.

లేగదూడల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి


పాడిరైతులకు మందులను పంపిణీ చేస్తున్న దృశ్యం

కొత్తపల్లి: లేగదూడల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వహణాధికారి రాజశేఖర్‌, కర్నూలు బహుళార్థ పశువైద్యశాల ఉపసంచాలకుడు హేమంత్‌ పశువుల యాజమానులకు సూచించారు. బుధవారం మండల పరిధిలోని గువ్వలకుంట్ల గ్రామంలో పశువైద్యాధికారి భువనేశ్వరి ఆధ్వర్యంలో లేగదూడల ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధిసంస్థ సహాయ సంచాలకులు మల్లన్న, ఆత్మకూరు సహాయ సంచాలకులు అరుణ, వెంకటాపురం పశువైద్యాధికారి రవి, లైవ్‌స్టాక్‌ అసిస్టెంట్‌ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరాలు

బండిఆత్మకూరు: మండల పరిధిలోని చిన్న దేవపురం, కడమల కాలువ గ్రామాల్లో బుధవారం మండల పశు వైద్యాధికారి డాక్టర్‌ అనూష ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరాలు నిర్వహించారు. పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పశువులకు బాహ్య పరాన్న జీవులు సోకకుండా మందులు స్ప్రే చేశారు. గొర్రెలకు బొబ్బ రోగం రాకుండా, కోళ్లకు కొక్కెర తెగులు రాకుండా టీకాలు వేశారు. కార్యక్రమంలో జేడీఏ సునీల్‌కుమార్‌, వెటర్నరీ అసిస్టెంట్‌లు శివశంకర్‌రెడ్డి, సతీష్‌, అర్జున్‌, జయశ్రీ పాల్గొన్నారు.

తెల్లదోమను నివారించుకోండి


కొత్తపల్లి: మినుము పంటను పరిశీలిస్తున్న అధికారులు


పాములపాడు: లింగాలలో మినుము రైతులతో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారులు

కొత్తపల్లి: తెల్లదోమను నివారించుకుంటే మినుములో అధిక దిగుబడులు సాధ్యమవుతాయని మండల వ్యవసాయాధికారి మహేష్‌ సూచించారు. బుధవారం మండల పరిధిలోని గువ్వలకుంట్ల గ్రామ పొలిమేరలోని మినుము పంటలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినుము పంటలో అంతరవాహిక తెల్లదోమ నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. రబీ సీజన్‌లో పంటలు సాగుచేసుకున్న ప్రతి రైతు పంట నమోదుతోపాటు ఈకేవైసీ చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సెరికల్చర్‌ ఏఎస్‌ఓ లింగమూర్తి, వీఏఏ జావీద్‌ పాల్గొన్నారు.

- మిడుతూరు: పెట్టుబడులు తగ్గించుకొని అధిక దిగుబడులు సాధించాలని ఏవో పీరనాయక్‌ రైతులకు సూచించారు. మండల పరిధిలోని చౌట్కూరు, 49- బన్నూరు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మేలైన వ్యవసాయ పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించాలన్నారు. అనంతరం మొక్కజొన్న, జొన్న, శనగ పంటను పరిశీలించారు.
- పాములపాడు: పంటల సాగులో ప్రతి రైతు సస్యరక్షణ చర్యలు పాటించాలని మండల వ్యవసాయాధికారి ఫణిశ్వర్‌రెడ్డి, డీఆర్సీ ఏడీ హేమంత సూచించారు. బుధవారం మండలంలోని లింగాల, వేంపెంట గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని మినుము, కంది, మొక్కజొన్న పైర్లను పరిశీలించారు. రైతులతో మాట్లాడి సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్‌ మల్లేశ్వరరెడ్డి పాల్గొన్నారు.
- వెలుగోడు: పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని బోయరేవుల గ్రామ సమీపంలోని వరి నారుమడులను మండల వ్యవసాయ అధికారి పవన్‌ కుమార్‌ పరిశీలించారు.
- నందికొట్కూరు: మండల పరిధిలోని కొణిదేల గ్రామ పొలిమేరలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి విజయశేఖర్‌, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొని రైతులకు పలు సూచనలు ఇచ్చారు.

మద్దతుధరతో కందులు కొనుగోలు

కందులను మార్క్‌ఫెడ్‌ ద్వారా క్వింటాలుకి రూ.7,550 ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని ఏవో పీరనాయక్‌ తెలిపారు. రైతులు రైతు సేవా కేంద్రాలలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన నాక్‌ బృందం


కళాశాలలో మొక్కలను నాటుతున్న నాక్‌ బృందం

నందికొట్కూరు: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను నాక్‌ బృందం బుధవారం సందర్శించింది. విశ్రాంత ఉపకులపతి డాక్టర్‌ రాజేష్‌కుమార్‌ సింగ్‌, దూరాక్‌ నేతృత్వంలో రిటైర్డ్‌ ప్రొఫెసర్‌ డాక్టర్‌ ప్రియం పీ.కే డాక్టర్‌ రాజేష్‌ లతానేంత్‌తో కూడిన త్రిసభ్య కమిటీ కళాశాలను సందర్శించింది. ప్రిన్సిపాల్‌ డాక్టర్‌ ఆర్‌ సునీత ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణం జ్యోతి ప్రజ్వలన సుందరమైన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మొక్కలు నాటారు. వివిధ విభాగాధిపతులు, పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశమై చర్చించారు. కళాశాల అభివృద్ధిపై చర్చించారు. కళాశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు.

గోకులం షెడ్డు నిర్మాణం పరిశీలన


గోకులం షెడ్డు నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ దశరథరామయ్య

మిడుతూరు: మండల పరిధిలోని అలగనూరు గ్రామంలో జరుగుతున్న గోకులం షెడ్డు నిర్మాణ పనులను ఎంపీడీఓ దశరథరామయ్య బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గోకులం షెడ్డు నిర్మాణం త్వరగా నిర్మించుకోవాలన్నారు. అనంతరం అలగనూరు గ్రామ సచివాలయం తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు, 0–5 సంవత్సరాల లోపు పిల్లలకు ఆధార్‌ కార్డు లోపాలు సవరించాలని, కొత్త కార్డులు ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌ రేణుకాదేవి, పంచాయతీ కార్యదర్శి సుగుణవతి పాల్గొన్నారు.

కూలీలకు ఉపాధి కల్పించాలి

జాబ్‌ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి పనులు కల్పించాలని ఎంపీడీఓ దశరథరామయ్య సూచించారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో టెక్నికల్‌ అసిస్టెంట్లకు, ఫీల్డ్‌ అసిస్టెంట్లకు సమీక్షా సమావేశం నిర్వహించారు. కూలీలు సంఖ్య పెంచాలని, రోజుకు రూ.300 పని దినం పని చేయించాలన్నారు. కార్యక్రమంలో ఏపీఓ జయంతి పాల్గొన్నారు.